నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

బుధవారం 22 నవంబర్ 2023 | SANGAREDDY | పేజీలు : 12
WEDNESDAY, NOVEMBER 22, 2023 | | PAGES

## కాంగ్రెస్ పాలనంటే..

# కాలిన మోటర్లు.. పేలిన ట్రాన్స్‌ఫార్మర్లు






కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు అన్నీ ఇన్ని కావు

లోవోల్టేజీతో కాలిపోయిన మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు

వాటి బాగుకోసం రోజుల తరబడి పడిగాపులు

ట్రాన్స్‌ఫార్మర్లు మార్చేందుకు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

పంటలు ఎండిపోయి ఆర్థికంగా చితికిపోయిన రైతులు

రాత్రిపూట విద్యుత్‌తో పాముకాటుకు రైతులు మృతి

కేసీఆర్ సర్కారు వచ్చాకే తీరిన కరెంటు కష్టాలు

వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా

ఉచిత విద్యుత్‌తో తప్పిన బిల్లుల భారం

సంతోషంగా సాగుతున్న ఎవుసం

## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్ అంటేనే రైతులు ఉలిక్కిపడుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగటిపూట మూడు గంటలు, రాత్రిపూట మూడుగంటల విద్యుత్ సరఫరా చేయడంతో రైతులు అనేక విధాలుగా నష్టపోయారు. లోవోల్టేజీ సమస్య పట్టి పీడించింది. కరెంట్ సరిగ్గా సరఫరా కాకపోవడంతో పంటలు ఎండిపోయి ఆర్థికంగా చితికిపోయారు. విద్యుత్ సరఫరా కోసం రైతులు ధర్నాలకు దిగారు. కాంగ్రెస్ హయాంలో సంగారెడ్డి జిల్లాలో 68,048 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండేవి. 68,048 బోరుబావులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనపు సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు వేయాల్సి ఉన్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక సంగారెడ్డి జిల్లా రైతుల కరెంటు కష్టాలు తీరిపోయాయి. సీఎం కేసీఆర్ జిల్లాలో విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. రూ.1065.77 కోట్లతో జిల్లాలో కొత్త సబ్ స్టేషన్లు, కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త విద్యుత్‌లైన్లను ఏర్పాటు చేశారు. దీంతో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు జిల్లాలో 1.01 లక్షలకు చేరుకున్నాయి. వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులు సంతోషంగా ఎవుసం చేసుకుంటున్నారు.

- సంగారెడ్డి, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)



బొల్లారం మున్సిపాలిటీ రోడ్ షోలో పాల్గొన్న పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి

## బొల్లారం రోడ్ షో అదుర్స్

- గులాబీ దండుకు అడుగడుగునా నీరాజనం
- మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసుకుందాం
- పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి
- బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల రోడ్ షో
- ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్ సంతోషాలక్ష్మారెడ్డి

9



జహీరాబాద్‌లోని హమాలీ కాలనీలో ఓట్లు వేయాలని మహిళలను కోరుతున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

## నేను పక్కా లోకల్

- ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేసుకుందాం
- కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ అభ్యర్థులు స్థానికేతరులు
- వారిని నమ్మి మోసపోకండి
- బీఆర్ఎస్ హయాంలోనే పల్లెల అభివృద్ధి
- బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- జహీరాబాద్ పట్టణంలో జోరుగా ఇంటింటి ప్రచారం

2

## మోసపోతే గోసపడతం

- ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నా
- ఓటేసి ఆశీర్వదించండి
- ఆపద వస్తే ఆదుకుంటా.. ఓటేసి ఆదరించండి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు
- సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- సంగారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం

3

## కాంగ్రెస్‌కు ఓటేస్తే..

# చీకట్లు

- కాంగ్రెస్‌ను నమ్మితే బతుకులు ఆగం
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆశీర్వదించండి
- సీఎం కేసీఆర్‌ను మరువద్దు
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- బీఆర్ఎస్‌కు ఓటేస్తే తెలంగాణ పునర్నిర్మాణం

8



శాపూర్‌లో ప్రచారం చేస్తున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్
- రాయికోడ్ మండలంలో జోరుగా ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన గులాబీ శ్రేణులు, మహిళలు




సంగారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ శ్రేణులు